# ఉడుత - చారలు



పిల్లలూ ఉడుతకి చారలు ఎలా వచ్చాయో తెలుసా ? శ్రీరాములవారు సీతమ్మ వారిని రావణాసురుడి బారి నుంచి కాపాడటానికి లంకా నగరానికి బయలుదేరారు.

తన వెన్నంటి ఉన్న వానర సేనతో లంకకి వారధి కట్టే సమయంలో అందరూ తమ తమ బలాన్ని బట్టి, తమ శక్తి కొద్దీ రాళ్ళు, చెట్టు దుంగలు, మట్టి, ఇసుక అన్నీ సముద్రంలో వేసి వారధి నిర్మించటం మొదలు పెట్టారు.

మన ఉడుత సముద్రతీరంలో ఉన్న మట్టిలో పొర్లాడి వారధి దగ్గరికి వెళ్ళి ఒళ్ళు దులుపుకుని మళ్ళీ వచ్చి మళ్ళీ మట్టిలో పొర్లాడి వారధి దగ్గరికి వెళ్ళి ఆ మట్టిని సముద్రంలోకి దులపటం చెయ్యసాగింది. ఇది అంతా చూస్తూ ఉన్న వానరసేనలో ఒక వానరం ఉడుతని అడిగింది "ఏం చేస్తున్నావు నువ్వు" అని.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు ఉడుత ఏమో "రాములవారి వారధి కి సాయపడుతున్నాను" అని చెప్పగానే వానరసేన అంతా నవ్వసాగింది.

రాములవారు వచ్చి ఏమి జరిగింది, అందరూ ఎందుకు అలా నవ్వుతున్నారు అని అడగగా, ఇదిగో ఈ ఉడుత చూడండి - మన వారధికి సాయ పడుతోందిట అని రాములవారికి చెప్పగానే - ఆయన ఎంతో ఆప్యాయంగా దానిని చేతిలోకి తీసుకుని "చిన్నదయినా పనికి బెదరకుండా సాయానికి వచ్చింది. మీరు ఎంత గొప్పవారో, ఈ ఉడుత కూడా అంతే గొప్పది. ఎవరినీ చిన్నపరచకూడదు" అని ఉడుతని తన వ్రేళ్ళతో నిమరసాగారు.

అలా నిమిరిన రాముల వారి వ్రేళ్ళ అచ్చులే మన ఉడుత మీద కనపడే చారలు అన్న మాట.

**చూశారా పిల్లలూ, అయ్యో ఈ పని మనం చెయ్యలేమేమో అని ఎన్నటికి అనుకోకూడదు. ఎంత పెద్ద పనికి అయినా భయపడకుండా మన వంతు ప్రయత్నం మనం చేస్తే ఆ భగవంతుడు కూడా మన ప్రయత్నానికి మెచ్చుకుంటాడు, సహాయ పడతాడు**

Keywords: Telugu Sahityam, Telugu lo chinna pillala kathalu, bala sahityam, lord sri ram, uduta , neeti kathalu, telugu lo bala sahityam, lord sri ram and squirrel.

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com